Sakshi 01- 27/10/17

# నగర మెట్రోను సందర్శించిన మెట్రోగురు శ్రీధరన్



మెట్రో ప్రత్యేకతలను శ్రీధరన్‌కు వివరిస్తున్న హెచ్‌ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి

సాక్షి,సిటీబ్యూరో: మన దేశంలో మెట్రోరైళ్లకు ఆద్యులు, మెట్రో మ్యాన్‌ఆఫ్ ఇండియాగా సుప్రసిద్ధులైన శ్రీధరన్ గురువారం నగర మెట్రో ప్రాజెక్టును సందర్శించారు. ఆయనకు హెచ్‌ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. నగర మెట్రో ప్రాజెక్టు విశిష్టతలు, కారిడార్ల వారీగా పనుల పురోగతిని వివరించారు. నగర మెట్రో ప్రాజెక్టు తొలిదశ త్వరలో పట్టాలెక్కనుండడంపై శ్రీధరన్ సంతృప్తి వ్యక్తం చేశారు. కొంకణ్ రైల్వే నిర్మాణపనుల్లో పనిచేసిన హెచ్‌ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి పనితీరును ఆయన కొనియాడారు. నగరంలో అనేక అవాంతరాలు, సున్నిత సమస్యలను అధిగమించి ఈ ప్రాజెక్టును సాకారం చేసిన విధానాన్ని ఆయన ప్రశంసించారు. కాగా 1980 దశకంలో కొంకణ్ రైల్వేప్రాజెక్టులో శ్రీధరన్ సారథ్యంలో హెచ్‌ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి పనిచేసిన విషయం విదితమే.